
## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష



యాడికి, ఆగస్టు 2 (అనంత ప్రభ)

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని ఐసిడిఎస్ అధికారి తెలిపారు. శనివారం యాడికి మండల కేంద్రంలోని వెంగమ నాయుడు కాలనీలో తల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్ అధికారి అంగన్వాడి సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల వలన శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. తల్లిపాలలో అన్ని రకాల పోషకాలు ఉంటాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## రైతన్నలకు అండగా చంద్రన్న



యాడికి, ఆగస్టు 2 (అనంత ప్రభ)

రాష్ట్రంలోని రైతాంగాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సేవగా భావిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, రైతన్నలకు అండగా చంద్రన్న ఉన్నాడని యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మరియు మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించి రైతన్నల ఖాతాలకు ఆర్థిక సహాయాన్ని జమ చేయడం జరిగిందని, అన్నదాతల కుటుంబాల్లో ఆనందం నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఇచ్చిన మాటను నెరవేర్చడంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మరియు తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్ రెడ్డి, గోపాల్ నాయుడు, వద్ది రాజశేఖర్, దడియాల ఆది, వెలిగండ్ల ఆదినారాయణ, నరసింహచౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, గండికోట లక్ష్మణ్, పరిమి శ్రీహరి, మా-యకుంట్ల నారాయణస్వామి, తాంద్ర విక్రమ్, బడిగించుల రామాంజనేయులు, పూల తోట రవి, రహంతుల్లా తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

## మానవత్వాన్ని చాటుతున్న మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్



యాడికి, ఆగస్టు 2 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని అగాపే వృద్ధాశ్రమంలో 70 సంవత్సరాల ఒక వృద్ధుడు ఒక సంవత్సరం నుంచి ఆశ్రమంలోనే ఉంటున్నాడు. అయితే గత పది రోజుల నుండి అనారోగ్యానికి గురై శనివారం మరణించగా ఆ వృద్ధునికి ఎవరూ లేని కారణంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ యాడికి వారిని సంప్రదించగా, ఫౌండేషన్ వారు ఆశ్రమంలోని వృద్ధుని అంత్యక్రియలను సంప్రదాయ పద్ధతి ప్రకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ ప్రసాద్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎవరూ లేని అనాధలకు మేము అంత్యక్రియలు నిర్వహిస్తాం అని భరోసా కల్పిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారని గ్రామస్తులు ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ధ్రువ నారాయణ, శంకరప్ప, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## తూట్రాళ్లపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ



యాడికి, ఆగస్టు 2 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని తూట్రాళ్లపల్లె గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ మండల కన్వీనర్ సంజీవ రాయుడు, వైసీపీ నాయకులతో కలిసి శనివారం బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పోస్టర్లు ద్వారా మోసపూరిత హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సంజీవ రాయుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు సూపర్ సిక్స్‌తో పాటు, అనేక హామీలు ఇచ్చారని ఏడాది గడిచినా హామీలను అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రంగస్వామి, కేశవరెడ్డి, నారాయణరెడ్డి, ముత్యాల్ రెడ్డి, వెంకటేష్, రామాంజనేయులు, శ్రీనివాసరెడ్డి, తిరుపాలు, రాంప్రసాద్, గుర్రప్ప, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## తాడిపత్రిలో మట్కా నిర్వాహకులుఅరెస్ట్ -1,71,600/-నగదు స్వాధీనం



తాడిపత్రి, ఆగస్టు 2 (అనంత ప్రభ)

02 వ తేదిన మధ్యాహ్నం 1 గంటలపుడు తాడిపత్రి టౌన్ లోని శివాలయం ముందు రజక కళ్యాణ మండపం వద్ద తాడిపత్రి అసిస్టెంట్ సూపరింటెండెంట్ పోలీస్ అధికారి పర్యవేక్షణ లో తాడిపత్రి టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ గౌస్ భాష మరియు సిబ్బంది పాటు మట్కా జూదమును నిర్వహిస్తున్న వారు 1) దూదేకుల సిద్ది భాష వయస్సు 36 సంవత్సరములు తండ్రి దూదేకుల హస్సన్ , శ్రీనివాసపురము ,పీర్లమన్యం ,తాడిపత్రి టౌన్ 2)పెద్దిని నభిరసూల్ వయస్సు 38 సంవత్సరములు తండ్రి పెద్దిని మహబూబ్ పీరా %ఱ.అశీ% 7/321, ఓంశాంతి నగర్ ,తాడిపత్రి టౌన్ 3) షేక్ షేక్షవలి వయస్సు 40 సంవత్సరములు తండ్రి షేక్ జాఫర్ వలి %ఱ.అశీ% 7/321 రాయచూరు వీధి ,తాడిపత్రి టౌన్ 4 )మునపరి మనికంట వయస్సు 32 సంవత్సరములు తండ్రి లేట్ నరసింహులు అమ్మవారి వీధి ,తాడిపత్రి టౌన్ 5 ) షెక్ శేక్షవాలి వయస్సు 22 సంవత్సరములు తండ్రి సలీం భాష ,డోర్ నెం 12/72-1,పడమట గీరి ,తాడిపత్రి టౌన్ 6) మిటాయి ఘర్ ఫరూక్ భాష వయస్సు 54 సంవత్సరములు తండ్రి రహమతుల్ల ,డోర్ నెం 7/381, రాయచూరు వీధి,తాడిపత్రి టౌన్ అను వారిని అరెస్ట్ చేసి వారి వద్ద వున్నా 1,71,600/- ( ఒక లక్ష డెబ్బై ఒక్క వేల ఆరు వందల రూపాయలు ) నగదు మరియు 25 మట్కా పట్టిలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడమైనది.

## ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం, అన్నదాత సుఖీభవ



ఆత్మకూరు, ఆగస్టు 2 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని శనివారం రోజున ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ఆత్మకూరు తెదేపా ఇంచార్జ్ ధర్మవరపు బాలాజీ సూచన మేరకు మండల కన్వీనర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బోయ శ్రీనివాసులు, మరియు వ్యవసాయ అధికారులు మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెదేపా మండల కన్వీనర్ ప్రసంగిస్తూ రైతఅన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ప్రారంభించి రైతు ఖాతాల్లో నగదును జమ చేసినందుకు ఆత్మకూరు మండల గ్రామ రైతులు , తెలుగుదేశం పార్టీ నాయకుల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల ముందు ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల వాగ్దానాలను అమలు చేస్తున్నందుకు రైతులు ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు రైతు సేవా కేంద్రం సిబ్బంది. రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గడిపూటి నారాయణస్వామి, వడ్డే నాగేంద్ర , బిల్లే బాల ఉజ్జినప్ప, కందుల ఓబుళపతి, అంకె ఆనంద్, వెంకటేష్, మంగళ ఆనంద్, పెద్ద లక్ష్మీదేవమ్మ, సరళ మూడిండ్ల ఆదెప్ప, మనోహర్ ఎగ్గిడి మల్లన్న, తదితర నాయకులు హాజరై ఘనంగా పాలాభిషేకం నిర్వహించి సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది.ఆత్మకూరు, ఆగస్టు 1 (అనంత ప్రభ) రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు శుక్రవారం రోజున తెదేప మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇల్లు ఇల్లు తిరుగుతూ లబ్ధిదారుల భద్రత కోసం ఆర్థిక అవసరాలను గుర్తించిన ప్రభుత్వం ప్రతి నెల ఒకటవ తేదీన ఉదయం 6 గంటలకే ఇంటి వద్దకే వెళ్లి లబ్ధిదారుల పెన్షన్ పంపిణీ చేశారు. నాడు వితంతు ఫెంక్షన్ లు అమలు చేయడానికి సంవత్సరాలు వ్యవధి పట్టేదిని అదే తెలుగుదేశం ప్రభుత్వంలో కేవలం భర్త మృతి చెందిన నెల రోజులు లో గానే అమలు చేయడం హర్షించదగ్గ విషయమని మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు అన్నారు. కొత్తగా ఆములు చేసిన వితంతు ఫెంక్షన్ లు లబ్ధిదారుల భద్రత కోసం ఎన్టీఆర్ భరోసా ఫెంక్షన్లు ఇంటి వద్దకే పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, ఎంపీడీఓ లక్ష్మీ నరసింహ పంచాయతీ కార్యదర్శి , తెదేపా నాయి బ్రాహ్మణ రాష్ట్ర స్థాయి ద్వారా కమిటీ సభ్యులు ఆనంద్ మరియు తెలుగు దేశం పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగంపల్లి లో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం



ఆత్మకూరు, ఆగస్టు 2 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం సింగంపల్లి సింగంపల్లి తాండ లో ఎమ్మెల్యే పరిటాల సునీత మ్మ ఆదేశాల మేరకు గ్రామ సభను నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గ్రామీణ అభివృద్ధి శాఖ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామపంచాయతీల అభివృద్దే లక్ష్యంగా స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దరమే కూటమి లక్ష్యమని తెదేపా నాయకులు అన్నారు. శనివారం రోజున మండల అధికారులు సచివాలయ అధికారులు కలిసి సింగంపల్లి సింగంపల్లి తండాలలో హాజరై గ్రామంలోని ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని వినతి పత్రాలను స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి, తెలుగు య-ువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిపూటి నారాయణస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటనారాయణ, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు వడ్డే నాగేంద్ర, నియోజకవర్గ టీడీపీ నాయకులు బిల్లే బాలఉజ్జినప్ప, వాల్మీకి సాధికార సభ్యులు కందులఓబుళపతి, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ నాయక్, మంగళ ఆనంద్, రామకృష్ణ, శ్యామ్ చౌదరి,నరసింహులు, శీనసాయక్, వెంకటేష్ నాయక్, తదితర నాయకులు పాల్గొన్నారు

## అన్నదాత సుఖీభవ రైతులకు వరం



ఉరవకొండ, ఆగస్టు 2 (అనంత ప్రభ)

అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో భాగంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని శ్రీకారం సందర్భంగా మండలంలోని లత్తవరం గ్రామంలో శనివారం రైతు సేవ కేంద్రంలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప మాట్లాడుతూ ఒక రైతుబిడ్డగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకుంటున్నారన్నారు. తమ గ్రామంలో 400 మంది రైతులకు అన్నదాత సుఖీభవ అకౌంట్లో జమ అయిందన్నారు. హంద్రీనీవా నీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన దేవుడు చంద్రబాబు అన్నారు. అనంతరం కూటిమి నాయకులకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు భరోసా, సచివాలయం అధికారులు, టిడిపి నాయకులు

## ఒంటరి మహిళ బతుకుతెరువుకోసం కుట్టుమిషన్



పుట్టపర్తి, ఆగస్టు 2 (అనంత ప్రభ)

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పల్లె సింధూర రెడ్డి జన్మదిన సందర్భంగా షామీర్ మాట్లాడుతూ కొత్తచెరువు మండలం లో నాగిరెడ్డిపల్లి బ్రహ్మంగారి గుడి దగ్గర గుడిసెల్లో నివాసముంటున్న నిరుపేద కుటుంబం చెందిన ఈమెకు ముగ్గురు ఆడబిడ్డలు ప్లాస్టిక్ డ్రమ్ములు అమ్ముకుంటూ హుస్సేన్ బి పిల్లల్ని పోషించుకోవడానికి కుటుంబం పరిస్థితికి ఇబ్బందిగా ఉంది అని మా కి ఖిద్మత్‌బిఎబిఖల్క్‌బిచారిటబుల్‌బిట్రస్ట్ షామీర్ దృష్టికి రావడంతో తక్షణమే స్పందించి కుట్టు మిషన్ కొత్తచెరువు సిఐ మారుతి శంకర్ సార్ గారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుంటిమద్ది రామంజి, గోపి, మెకానిక్ శిక్ష, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మంపల్లెలో పోలీస్ గా ఎన్నికైన ప్రదీప్ కు అభినందనలు వెల్లువ...



కళ్యాణదుర్గం, ఆగస్టు 2 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని సెట్టూరు మండలం లక్ష్మం పల్లి గ్రామంలో పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో జిల్లాలో టెన్త్ ర్యాంకుతో 152 మార్కులతో పోలీస్ సెలక్షన్ ఫలితాల్లో ఉత్తీర్ణుడైన లక్ష్మం పల్లి గ్రామానికి చెందిన హరిజన లేట్. సావిత్రి భర్త లేట్ కొల్లప్ప. కుమారుడైనప్రదీప్. పోలీస్ సెలక్షన్ కు ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు ప్రదీప్ కు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు మన ప్రదీప్ ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ గా ఎంపికైన ప్రదీప్ మామ ఆర్టీసీ ఉద్యోగి మరి స్వామివిలేకరి జయరాములు సర్పంచ్ మల్లెల వన్నూరస్వామి. కుటుంబసభ్యులు గ్రామస్తులు. యువకులు తదితరులుపేర్కొన్నారు..

## శింగనమల క్రాస్ లో ప్రతి శనివారము అన్నదాన కార్యక్రమము



శింగనమల, ఆగస్టు 2 (అనంత ప్రభ)

రెండవ శ్రావణ శనివారం శ్రీ ఋషి శృంగ మహాముని శింగనమల చెరువు నిర్మాత శ్రీ రంగరాయ వారి పేరు మీద ప్రతి శనివారము అన్నదాన కార్యక్రమము శింగనమల క్రాస్ లో నిర్వహిస్తున్నట్లు జొక్కల రామ్ చరణ్ యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగనమల క్రాస్ లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి విగ్రహ ఏర్పాటు కొరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు అలానే ఈ శనివారం అన్నదాన కార్యక్రమం దాతలు శివపురం గ్రామానికి చెందిన పట్రా నాగరాజు, పట్రా రాముడు రాజమ్మ శ్రీకాంత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

అన్నదానం కార్యక్రమానికి సహకరించిన వారు, పెద్ద వెంకటప్ప , చిన్న తిరుపతయ్య పట్రా ప్రసాద్ ,రాజు అయ్యా, శ్రీకాంత్,పట్రా రాజు తిరుమలయ్య, బండమీదపల్లి ఆదిరెడ్డి ,రాజు ,జెల్లీ రామ్మోహన, నారాయణస్వామి, ,చిన్న జలాలపురం ఎర్రప్ప, అగ్రహారం గంగరాజు, రుషిమయ్య జల్లి, చంద్రశేఖర్ ,నారా స్వామి,నరసింహ,మసూదు బాలకృష్ణ యాదవ్, వేణు, లక్ష్మయ్య,స్వామివారి భక్తులు రైతులు ప్రజలు పత్రికా విలేకరులు,పాల్గొన్నారు

## ఆలూరు విరాట్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమానికి లక్ష రూపాయల విరాళం



శింగనమల, ఆగస్టు 2 (అనంత ప్రభ)

వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి దంపతులు వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి దంపతుల కుమారుడు ఆలూరు విరాట్ పుట్టినరోజు సందర్భంగా నార్పల మండలం కురగానపల్లి గ్రామంలో ఉన్న "చెన్నకేశవ వృద్ధాశ్రమానికి" మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి రూ. 1,00,000/- (లక్ష రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "తమ కుమారుడు విరాట్ పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నాడు. గత ఏడాదిలాగ ఈ ఏడాది తమ కుమారికి పుట్టినరోజున చెన్నకేశవ వృద్ధాశ్రమానికి లక్ష రూపాయల విరాళాన్ని అందించడం కొనసాగుతోంది" అని తెలిపారు. ఆశ్రమంలో నివసించే వృద్ధులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని ఆశ్రమ నిర్వాహకులను కోరారు. "మీ అందరి ఆశీస్సులు, దీవెనలు మా కుమారునిపై ఉండాలని కోరుకుంటున్నాం" అని పేర్కొన్నారు.

## ఘనంగా గట్టు వెంకట రమణప్ప 87వ వర్ధంతి



ఉరవకొండ, ఆగస్టు 2 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణమునందు గాంధీ హరిజన హాస్టల్ వ్యవస్థాపకులు గట్టు వెంకటరమణప్ప వర్ధంతిని పురస్కరించుకొని హాస్టల్ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ గట్టు వెంకట రమణప్ప,హరిజన ఉద్ధరణ కోసం మరి భవిష్యత్తు బాగుపడాలని అనే ఉద్దేశంతో గాంధీ హరిజన హాస్టల్ ను 1933న స్థలం తీసుకుని హాస్టల్ ఏర్పాటు చేశారన్నారు నియోజకవర్గంలో ఎంతో మంది దళితులు ఉన్నత చదువులు చదివి గొప్ప గొప్ప ఉద్యోగా ల్లో చేస్తూ ఎంతో మంది విద్యావంతుల్ని చేయడం జరిగిందని కొనియాడారు. ఆయన ఆశయాలను మనమందరం కొనసాగి-స్తామని తెలుపుతూ ఆయన జాడలలో నడుస్తూ భవిష్యత్తులో ఈ హాస్టల్ ప్రాంతాన్ని మన నియోజకవర్గ దళితులందరికీ అభివృద్ధికి నోచుకునే విధంగా చేయాలని సభ్యులు పిలుపునివ్వడమైనది. ఈ కార్యక్రమంలో హాస్టల్ కమిటీ సభ్యులైన మినుగా గోపాల్, కోనాపురం ఎర్రిస్వామి, చిన్నముస్టూరు అడ్వకేట్ సురేష్, గుర్రం రామాంజనేయులు, సెక్షనుపల్లి రమేష్,లత్తవరం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు

ఉరవకొండ, ఆగస్టు 2 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోని కొలిమి జగనన్న కాలనీలో పేకాట ఆడుతున్న స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వన్నప్ప తోపాటు ఏడు మందిని అదుపులో తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పేకాట స్థావరాలపై దాడులలో రూ 21 వేలు 500 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. కొంతమంది పరారయ్యారు. గత రెండు నెలలుగా ఈ ప్రాంతంలో పేకాటలు జోరుగా సాగుతున్నట్లు కాలనీవాసులు తెలిపారు